www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -114 శుక్రవారం 5 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా వినికిడి తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి 8978701613,70306545

# అటు బాబు ఇటు రేవంత్

# ఏమడిగారు?

ఢిల్లీ::జులై 04 ప్రజావినికిడి:
ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో బిజీగా ఉన్నారు. గురువారం ఉదయం ప్రధాని మోదీతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన ఫండ్స్.. పోలవరం నిర్మాణం విషయంపై చర్చించినట్టు తెలుస్తోంది. ఇక.. ఢిల్లీలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇవ్వాళ మధ్యాహ్నం ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. కాగా, ఉదయమే కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. తెలంగాణకు సంబంధించి కీలక అంశాలపై అమిత్ షా చర్చించారు. కాగా, ఇప్పటికే ప్రధాని మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు కేంద్ర పెద్దలతో వరుస భేటీలు అవుతుండటం ఢిల్లీలో ప్రాధాన్యం సంతరించుకుంది.






- ఏపీ అభివృద్ధి, పోలవరంపై చర్చలు
- అమిత్ షాతో సీఎం రేవంత్ సమావేశం
- ఉప ముఖ్యమంత్రి భట్టితో కలిసి కేంద్ర హోం మంత్రితో చర్చలు
- మధ్యాహ్నం ప్రధాని మోదీతో సమావేశం
- ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు ఢిల్లీలోనే
- కేంద్ర పెద్దలతో వరుస భేటీలతో ప్రాధాన్యం

అంతకుముందు వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ప్రధానితో సమావేశం అనంతరం కేంద్రమంత్రి మంత్రి నితిన్ గడ్కరీ, వ్యవసాయ, గ్రామాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హోం మంత్రి అమిత్ షాలోవరుసగా చంద్రబాబు భేటీ అయ్యారు.

2 లో

# రాజ్యసభ సభ్యత్వానికి కె.కేశవరావు రాజీనామా

ఢిల్లీ::జులై 04 ప్రజావినికిడి:
తెలంగాణ సీనియర్ రాజకీయ నాయకుడు కె.కేశవరావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖను సమర్పించారు. కేశవరావు నిన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, తదితరుల సమక్షంలో ఆయన కొన్నేళ్ల తర్వాత కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చారు. 2013లో కాంగ్రెస్ పార్టీని వీడిన ఆయన... తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.



# గ్రూప్-1 మెయిన్స్‌లో నో ఛేంజెస్

## 1:50 నిష్పత్తిలోనే ఎంపిక

జులై 04 ప్రజావినికిడి,(హైదరాబాద్):
గ్రూప్-1 మెయిన్స్‌పై టీఎస్‌పీఎస్సీ గురువారం స్పష్టత ఇచ్చింది. ఎంపికలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పేసింది. గ్రూపు-1లో మెయిన్స్‌కు 1:100 ప్రాతిపదికన ఎంపిక చేయాలని అభ్యర్థులు కొన్నిరోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆందోళనను టీఎస్‌పీఎస్సీ లెక్కలోకి తీసుకోలేదు. అంతేకాకుండా ఎలాంటి మార్పులు లేకుండా పాత పద్ధతికే ఓకే చెబుతూ పరీక్షలుంటాయని కమిషన్ ప్రకటించింది.మెయిన్స్‌కు 1:50 నిష్పత్తిలోనే అభ్యర్థులను ఎంపిక చేస్తామని టీఎస్‌పీఎస్సీ ప్రకటించిది. ఈ నెల 5న టీస్‌పీఎస్సీ ముట్టడికి నిరసనకారులు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఈరోజు ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

%గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 19న టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ పోస్టులకు జూన్ 9న పిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. త్వరలోనే ఈ ఫలితాలు వెలువనున్నాయి. ఇక అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది.




ఇందులో మొత్తం 7 పేపర్లు ఉండనున్నాయి. ఇంగ్లిష్ క్వాలిఫయింగ్ పేపర్ కావడంతో పదో తరగతి స్టాండర్డ్‌లో నిర్వహించనున్నారు. ఈ మార్కులను మెయిన్స్ మొత్తం మార్కులలో కలుపరు.

గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్..
గ్రూప్-1 మెయిన్స్ లో ఆరు పేపర్లు ఉంటాయి. ప్రతి పేపర్ కు 3 గంటల వ్యవధి, కాగా 150 మార్కుల పేపరు ఉంటుంది. మెయిన్ పరీక్షలను రోజూ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు.

## అధికారం పోయిందని బాధపడటం

# నాయకుని లక్షణం కాదు

**ప్రజాస్వామ్యంలో అధికారం లేదా ప్రతిపక్ష పాత్ర శాశ్వతం కాదన్న కేసీఆర్**
**మనకు ప్రజాతీర్పే శిరోధార్యమని... వారు ఏ పాత్రను అప్పగిస్తే దానిని నిర్వర్తించాలని వ్యాఖ్య**
**రాజకీయానికి గెలుపోటములతో సంబంధం లేదన్న కేసీఆర్**

జులై 04 ప్రజావినికిడి:
అధికారం కోల్పోయామని బాధపడటం సరైన రాజకీయ నాయకుని లక్షణం కాదని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారం లేదా ప్రతిపక్ష పాత్ర శాశ్వతం కాదన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో ఆయన ఫామ్ హౌస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మనకు ప్రజా తీర్పే శిరోధార్యమన్నారు.



మిగతా 2లో.



# రాష్ట్ర అభివృద్ధిపై ప్రధాని మోడీని కలిశాం : సీఎం రేవంత్

2లో.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

## సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్సీలు

జులై 04 ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఎమ్మెల్యేలు, కీలక నేతల వలసలతో సతమతమవుతున్న బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకేసారి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దండె విఠల్, ఎం.ఎస్. ప్రభాకర్, భాను ప్రసాద్, సారయ్య, యెగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్ గురువారం రాత్రి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సీఎం రేవంత్ నివాసంలో ఎమ్మెల్సీలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఏఐసీసీ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కాగా బీఆర్ఎస్ పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. ఖైరతాబాద్



ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజీవ్ కుమార్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హస్తం గూటికి చేరిన విషయం తెలిసిందే. కాగా త్వరలోనే మరికొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# భారత నగరాల్లో స్వల్పకాలిక వాయుకాలుష్యంతో ఏటా 33 వేల మంది బలి

## లాన్సెట్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడి

**ఢిల్లీ:జులై 04 ప్రజావినికిడి:**
భారత్‌లోని పది ప్రధాన నగరాల్లో స్వల్పకాలిక వాయు కాలుష్యానికి ఏటా సుమారు 33 వేల మంది బలవుతున్నట్టు లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం తేల్చింది. సస్టెయినబుల్ ఫ్యూచర్స్ కొలాబొరేటివ్, అశోకా యూనివర్సిటీ, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్, స్వీడెన్‌కు చెందిన కెరలిన్స్కా ఇన్‌స్టిట్యూట్, హార్వర్డ్ యూనివర్సిటీ, బోస్టన్ యూనివర్సిటీలు సంయుక్తంగా ఈ అధ్యయనం నిర్వహించాయి. 2008-2019 మధ్య కాలంలో పీఎమ్ 2.5 సూక్ష్మ ధూళి కణాల ప్రభావం కారణంగా సంభవించిన మరణాలపై ఈ అధ్యయనం నిర్వహించారు. ఈ అధ్యయనం ప్రకారం, ఢిల్లీలో అత్యధికంగా ఏటా 12 వేల మంది వాయు కాలుష్యానికి బలయ్యారు. బెంగళూరులో ఏటా 2100 మంది, చెన్నైలో 2900 మంది, కోల్‌కతాలో 4700 మంది, ముంబైలో 5100 మంది ఏటా వాయు కాలుష్యం కారణంగా మరణిస్తున్నారు. సిమ్లాలో వాయుకాలుష్య సంబంధిత మరణాల సంఖ్య దేశంలోనే అత్యల్పంగా ఏటా 59గా ఉన్నట్టు అధ్యయనం తేల్చింది. ధూళికణాల్లో ప్రతి 10 మైక్రోగ్రాముల పెరుగుదలకు మరణాల శాతం 1.17 శాతం పెరుగుతోందని తేలింది. భారత్ అనుసరిస్తున్న ప్రమాణాల ప్రకారం ప్రస్తుతం గాల్లో క్యూబిక్ మీటరుకు 60 మైక్రోగ్రాముల సూక్ష్మధూళి కణాలతో ప్రమాదం ఏమీ ఉండదు. అయితే, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణమైన క్యూబిక్ మీటరుకు 15 మైక్రోగ్రాముల సంఖ్య కంటే చాలా ఎక్కువని అధ్యయనకారులు తేల్చారు. ప్రభుత్వం ఈ పరిమితిని మరింత తగ్గించి ప్రమాణాలను కఠినతరం చేయాలని సూచించారు. ప్రజలను వాయుకాలుష్యం నుంచి తగ్గించేందుకు ఇది అత్యవసరమని అన్నారు. వాయుకాలుష్యం తక్కువగా ఉన్నట్టు భావించే ముంబై, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై నగరాల్లో కూడా మరణాలు అధికంగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. గాల్లో సూక్ష్మ ధూళికణాలు క్యూబిక్ మీటరుకు పది మైక్రోగ్రాములు పెరిగితే మరణాల్లో 1.42 శాతం పెరుగుదల నమోదవుతుందని గత అంచనా కాగా ప్రస్తుత అంచనాలు 3.57 శాతానికి చేరుకున్నాయని తెలిపారు.

# అటు బాబు ఇటు రేవంత్ ఏమడిగారు

**ఢిల్లీ:జులై 04 ప్రజావినికిడి:**
ఏపీ పునర్నిర్మాణం, పోలవరం, అమరావతి తదితర కీలక అంశాలపై ప్రధాని మోదీతో ఏపీ సీఎం చంద్రబాబు చర్చించినట్టు తెలుస్తోంది. వీరిద్దరూ 45 నిమిషాల పాటు చర్చించారని సమాచారం పోలవరం, అమరావతి నిర్మా ణానికి కేంద్ర నుంచి ఆర్థిక సాయాన్ని అందించాలని బాబు కోరినట్లు సమాచారంకాగా.. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి వచ్చినచంద్రబాబు.. రేపు కూడా పలువురు కేంద్ర పెద్దలను కలిసి ఏపీకి చెందిన అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏపీ పునర్ నిర్మాణం, కేంద్రం మద్దతు సహకారం ఎజెండాగా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సాగుతోంది. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పై సీఎం చంద్రబాబు పోకస్ పెట్టారు. ఏపీ అంటేనే అమరావతి, పోలవరం అని చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పుగొ స్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ రెండు ప్రాజెక్టు లను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నారు. ఇటీవలే బోలవరంపై శ్వేతపత్రం సైతం విడుదల చేసిన సంగతి తెలిసిందే. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిన నేపథ్యంలో అంతర్జా తీయ నిపుణుల బృందం అధ్యయనం చేసిన సంగతీ తెలిసిందే. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సి ఉందని అంతర్జాతీయ నిపుణుల కమిటీ స్పష్టం చేసిన నేపథ్యంలో ప్రాజెక్టు అంచనాల వ్యయం పెరిగే అవకాశం ఉందని దానికి కూడా సహకరించాలని ప్రధాని నరేంద్రమోడీని సీఎం చంద్రబాబు నాయుడు కోరినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అత్యంత ప్రతిష్టాత్య కంగా నిర్మించాలని తలచినట్లు పీఎం మోడీ దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. ఈ క్రమంలో అమరావతి సంబంధించిన మౌళిక వసతుల కల్పనకు నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలుస్తోంది, అమరావతి కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే అమరావతి నుంచి అనం తపురంకు గ్రీన్ ఫీల్డ్ హైవేఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అమరావతి నుంచి అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ ఉండేలా మౌలిక వసతుల కోసం నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలుస్తోంది.

## బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి.. పీఎంకు సీఎం రేవంత్ విజ్ఞప్తి

సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్-సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41శాతం వాటాలున్నట్లు ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.
రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిపై ప్రధాని మోడీని కలిశాం

**ఢిల్లీ::జులై 04 ప్రజావినికిడి:**
తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం అయిందని, ఇక ఆ పార్టీ టార్చిలైట్ వేసి వెతికినా కనిపించదని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఢిల్లీలో నేడు ఉప ముఖ్యమంత్రి భట్టితో కలసి మీడియాతో మాట్లాడుతూ, ఆ పార్టీ పుట్టిన 25 ఏళ్లలో ఇంతటి దీనావస్థలో ఎప్పుడూ లేదన్నారు. ఇక బీఆర్ఎస్ గత చరిత్రే భవిష్యత్తు లేదని జోస్యం చెప్పారు. కెసిఆర్ ఏదో మాట్లాడుతుంటాదరని, ఆలా ఆయన తృప్తి పడ్డాల్సేదేనని అన్నారు.
ఇక బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఇంకా ప్రేమ తగ్గినట్లుగా లేదని ఎద్దేవా చేశారు. అసలు కేసీఆర్ పట్ల బీజేపీ నేతలు, ఈటలకు సానుభూతి ఎందుకో చెప్పాలన్నారు. ఈటల ఇప్పటికీ కేసీఆర్‌నే తన నాయకుడిగా అనుకుంటున్నట్లుగా ఉన్నారని చురక అంటించారు. బీజేపీ నేతలు ఫిరాయింపులపై మాట్లాడటం విడ్డూరమన్నారు. 11 రాష్ట్రాల్లో బీజేపీ ఎంతోమందిని చేర్చుకొని అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయో చెప్పాలన్నారు.
తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని తాము ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి కోరినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర పెద్దలను కలిశామన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని%ా% ఆ తర్వాత కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు కలిసి పని చేయాలన్నారు. సత్సంబంధాలు కొనసాగాలని%ా% అందుకే కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పని చేయాలనే ఆకాంక్షతో కేంద్రమంత్రులను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.
మంత్రి వర్గ విస్తరణపై తాను ఎప్పుడూ తేదీని ప్రకటించలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందని చెప్పారు. తన పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఈ నెల 7న ముగియనున్నాయని, అందుకే కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని ఏఐసీసీ పెద్దలను కోరినట్లు చెప్పారు. ఇప్పుడు ఈ అంశం ఏఐసీసీ కోర్టులో ఉందన్నారు.

# అధికారం పోయిందని బాధపడటం నాయకుని లక్షణం కాదు

(మొదటి పేజి తరువాయి)
వారు ఏ పాత్రను అప్పగిస్తే దానిని చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం కొనసాగే నిరంతర ప్రక్రియనే రాజకీయం అన్నారు. దానికి గెలుపోటములతో సంబంధం ఉండదని హితబోధ చేశారు. ప్రజల్లో కలిసి ఉంటూ వారి సమస్యలమీద నిరంతరం పోరాడుతూ వారి అభిమానాన్ని సాధించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన సాగునీరు, తాగునీరు, నిరంతర విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, సీఎంఆర్ఎఫ్ వంటి అనేక పథకాలను కూడా నేటి కాంగ్రెస్ కొనసాగించకపోవడంతో తెలంగాణ సమాజం తీవ్రంగా నష్టపోతోందని అవేదన వ్యక్తం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి సాధించడమే బీఆర్ఎస్ అంతిమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. గెలుపోటములకు అతీతంగా నిరంతర కృషి కొనసాగించడమే మన కర్తవ్యమన్నారు. అన్నివర్గాలను కడుపులో పెట్టుకొని తెలంగాణను బాగు చేస్తున్న మన పాలన పోతుందని ఎవరూ అనుకోలేదన్నారు. జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతోందన్నారు. ఎన్నికల ఫలితాలతో దేశ రైతాంగం బాధపడిందన్నారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతో పాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగం రాలేదు కానీ రాహుల్, రేవంత్ రెడ్డిలకు మాత్రం వచ్చాయి

## : బాల్క సుమన్




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగం రాలేదు కానీ... రాహుల్ గాంధీకి ప్రతిపక్ష నేతగా, రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ఉద్యోగాలు మాత్రం వచ్చాయని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. తెలంగాణలో నిరుద్యోగుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం మాడి మసైపోవడం ఖాయమని శాపనార్థాలు పెట్టారు. నిరుద్యోగుల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... నిరుద్యోగుల మద్దతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ ఇప్పుడు నిండా ముంచుతోందన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్ని యూనివర్సిటీలలో, అశోక్ నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లోని కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ నిరుద్యోగులను రెచ్చగొట్టి నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఉద్యోగాల భర్తీ చేపడుతామని మాటిచ్చి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. గ్రూప్స్ విషయంలో హామీని నిలబెట్టుకోలేదన్నారు. 25 వేలతో మెగా డీఎస్సీ వేస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పి రెచ్చగొట్టారని... అధికారంలోకి వచ్చాక 5 వేలకు మరికొన్ని కలిపి మమ అనిపించారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం... ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఖర్గే, ప్రియాంక గాంధీలతో చెప్పించారని గుర్తు చేశారు. కానీ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు లేవన్నారు. నిరుద్యోగులు నిరాహార దీక్షలు చేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.
నిరుద్యోగులపై లాఠీఛార్జ్, అరెస్టులు చేస్తూ, కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కోచింగ్ నిర్వాహకులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగుల వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లను కూడా బెదిరిస్తున్నారన్నారు. నిరుద్యోగులను ఉపయోగించుకొని పబ్బం గడుపుకుని ఇప్పుడు వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా బీఆర్ఎస్ హయాంలో 32 వేల ఉద్యోగాల భర్తీకి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఆగిపోయాయన్నారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లడం మానివేసి... పాలనపై దృష్టి సారించాలన్నారు. నిరుద్యోగుల హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదే నిరుద్యోగులు నిలువునా చీరేస్తారని హెచ్చరించారు.

# నీట్ యుజి పరీక్షను రద్దు చేయకుండా అడ్డుకోండి : సుప్రీంలో పిటిషన్




**ఢిల్లీ::జులై 04 ప్రజావినికిడి:**
వివాదాస్పద నీట్ యుజి పరీక్షను రద్దు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ)కి ఆదేశాలు జారీచేయాలని కోరుతూ నీట్ పరీక్షలో ఉన్నత్ణత సాధించడంతోపాటు ఫస్ట్ ర్యాంకు పొందిన గుజరాత్‌కు చెందిన 50 మందికి పైగా అభ్యర్థులు గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఏడాది మే 5న జరిగిన నీట్ యుజి పరీక్షలో పేపర్ లీకేజీ వంటి అక్రమాలకు పాల్పడిన విద్యార్థులు, ఇతరులపై దర్యాప్తు చేసి, దోషులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర విద్యా మంత్రిత్వశాఖను ఆదేశించాలని వారు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.
అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నీట్ యుజి పరీక్షను రద్దు చేయాలని, తిరిగి పరీక్ష నిర్వహించాలని కోరుతూ దాఖలైన 26 పిటిషన్లపై జులై 8న చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టడానికి కొది రోజుల ముందు గుజరాత్‌కు చెందిన 56 మంది అభ్యర్థులు ఈ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎంబిబిఎస్, బిడిఎస్, ఆయుష్ తదితర వైద్య కోర్సులలో ప్రవేశాల కోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్(నీట్) యుజి పరీక్షను ఎన్‌టిఎ నిర్వహిస్తుంది. ఈ ఏడాది మే 5న 4,750 సెంటర్లలో నీట్ యుజి పరీక్ష నిర్వహించగా దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించి పేపర్ లీకేజీతో సహా అనేక అక్రమాలు చోటుచేసుకున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తడంతో అనేక నగరాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి తీవ్ర స్థాయిలో నిరసనలు వ్యక్తమయ్యాయి. ప్రత్యర్థ రాజకీయ పక్షాల మధ్య వాగ్యుద్ధానికి ఇవి దారితీశాయి. కాగా..నీట్ పరీక్షను రద్దు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ న్యాయవాది దేవేంద్ర సింగ్ ద్వారా సిద్ధార్థ్ కోమల్ సింగ్లా, 55 మంది ఇతర అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# ప్రధాని మోడీని కలిసిన టీమిండియా



**ఢిల్లీ::జులై 04 ప్రజావినికిడి:**
టి20 ప్రపంచ కప్ గెలుచుకున్న భారతీయ క్రికెట్ జట్టు గురువారం ఉదయం న్యూఢిల్లీ చేరుకుంది. జట్టు క్రీడాకారులకు ఢిల్లీలోని ఐజిఐ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. భారత జట్టు ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం అయింది. కాగా ముంబై లోని వాంఖేడ్ స్టేడియంలో బిసిసిఐ సన్మాన కార్యక్రమం ఉండనున్నది. అభిమానులకు ముందు వచ్చే వారికే వాంఖేడ్ స్టేడియంలో ప్రవేశం ఉంటుంది. సాయంత్రం 4.00 గంటలకు మొదలవుతుంది. కాగా ట్రాఫిక్ పోలీసులు దక్షిణ ముంబై లోని ఏడు రోడ్లను మూసేశారు. 10 రోడ్లలో పార్కింగ్ ను నిషేధించారు.

## టీమ్ ఇండియా విక్టరీ పరేడ్

ముంబై: వాంఖేడ్ స్టేడియం వైపు వెళ్లడానికి దారే లేకుండా పోయింది. క్రికెట్ అభిమానులతో కిక్కిరిసి పోయింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టి20 ప్రపంచ కప్ తో చేసే పరేడ్ చూడ్డానికి జనం కిక్కిరిసిపోయారు. ఫైనల్ లో టీమ్ ఇండియా,




దక్షిణాఫ్రికా జట్టును ఏడు పరుగుల తేడాతో ఓడించింది. టీమ్ ఇండియా ఛార్టెడ్ ఫ్లయిట్ ద్వారా ఉదయం 6.20 గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. ఆ ఛార్టెడ్ విమానాన్ని బిసిసిఐ ఏర్పాటు చేసింది. కాగా టీమ్ ఇండియా ఓపెన్ టాప్ బస్ లో వాంఖడే స్టేడియం చేరుకుంది. ఈ పరేడ్ చూడడానికి ఎంట్రీ ఫ్రీ.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 5 జూలై 2024

## దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది..

### భారత కమ్యునిస్టు పార్టీ కార్యదర్శి: ఉమా మహేష్



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఆద్యుడు విస్నూరు రాంచంద్రారెడ్డి నిరంకుశత్వానికి, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వీరోచితమైన పోరాట పటిమను ముందుతారాలకు అందించిన సాయుధపోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా నేడు సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది,వారి పోరాట పటిమను పునికి పోచుకొని భవిష్యత్ తరాలకు న్యాయమైన,స్వచ్ఛమైన,కుల మత రహిత సమసమాజాన్ని అందివ్వాలని పిలుపునిచ్చారు.నేడు రాజకీయ పార్టీలు అమరుల త్యాగాలను కేవలం ఒక కులానికో,లేదా మతానికి ఆపాదించడం సమంజసం కాదని వారు సమస్త ప్రజలకు భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజల స్వతంత్రం కోసం వారి భవితకు ప్రాణత్యాగం చేశారని, నేడు మనం చేసే పని వల్ల వారి త్యాగాలకు అర్థం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉజ్జిని హరినాథ్రావు,తోటపల్లిశంకర్, రాములు,సహదేవ్,కృష్ణోజీ,శ్రీనివాస్,యాదయ్య,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.


## మన దేశ ప్రజలకు నాణ్యమైనటువంటి డాక్టర్లను అందించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది..

### నీట్ పరీక్షలు పేపర్ లీకేజీ అవకతవకలపై ఆగ్రహం వ్యక్తం చేసిన..కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
మెడికల్ ఎంట్రెన్స్ టెస్ట్ అయినటువంటి నీట్ పరీక్ష సక్రమంగా నిర్వహించడంతోపాటు బి.జె.పి ప్రభుత్వం మన దేశ ప్రజలకు నాణ్యత మైనటువంటి డాక్టర్లను అందించడంలో తీవ్రంగా విఫలమైందని అదేవిధంగా గత పది సంవత్సరాల నుంచి బి.జె.పి ప్రభుత్వం నిర్వహించినటువంటి దాదాపు 7 నుంచి 8 ముఖ్యమైనటువంటి ప్రవేశ పరీక్షలలో కూడా ఇదేవిధంగా పేపర్ లీకేజీ అవడం చాలా శోచనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించినటువంటి నీట్ పరీక్షల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.ప్రతిసారి ఒకరికి లేదా ఇద్దరికీ మాత్రమే ఫస్ట్ ర్యాంకు వచ్చే నీట్ పరీక్షలో ఈసారి 67 మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు రావడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని. దీనికి కారణం కచ్చితంగా పేపర్ లీకేజీ అని దీనికి సంబంధించినటువంటి కేసు సుప్రీంకోర్టులో నడుస్తుండగానే కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ఫలితాల వేళ సుప్రీంకోర్టును బేకాతరు చేస్తూ పరీక్షా ఫలితాలని వెల్లడించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి అన్నారు.

## వంగవీటి రంగా జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా గాజులరామారం లో కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ హాజరై, శ్రీ వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి నివాళులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.కాపుల అభివృద్ధి కొరకు, వంగవీటి మోహన్ రంగా చేసిన సేవలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, ఆయన అభిమానులు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సమీక్ష.

### హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన పాలమూరు రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్ట్ పై సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు అలాగే జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదరం రాజనర్సింహ సంబంధిత శాఖ అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొనడం జరిగింది.





# చౌదర్ గూడ లో అక్రమ నిర్మాణాలు..

### 111 జీవో కు నిబంధనలకు తూట్లు.. చౌదర్ గూడ బొల్లె వాని చెరువుకు పొంచిఉన్న ముప్పు... అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.. తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు.

ప్రజావినికిడి,(శంషాబాద్): జూలై 4,



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్ గూడ పరిధిలో ఫిర్యాదు ఇచ్చిన వెంటనే అవి అక్రమ నిర్మాణాలైతే చర్యలు తీసుకోవలసిన అధికారులు మీనా మేషాలు లెక్కిస్తున్నారు. అక్రమార్కులు అధికారుల అండదండలతో జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.ఫిర్యాదు చేసిన వాటిని బుట్టలు దాఖలు చేస్తున్నారు. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అదే తంతు నడుస్తున్నది. ఫలితంగా అక్రమ నిర్మాణాలు.. ఎక్కడపడితే అక్కడే 111 జీవో కు తూట్లు పొడుస్తున్నారు.చర్యలు తీసుకోవాల్సిన అధికారులను అక్రమాలకు పాల్పడుతున్నారా అనే అనుమానం కలుగుతున్నది. శంషాబాద్ మండల పరిధిలోని చౌదరి గూడ గ్రామ రెవెన్యూ లో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నది.చౌదర్ గూడ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 183 లో 3.20 ఎకరాల భూమిలో జీవో 111 నిబంధనలకు వ్యతిరేకంగా భారీ నిర్మాణాలు నిర్మిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. క్రింది భాగంలో ఉన్న బొల్లెవాని చెరువుకు వరద ప్రవాహాన్ని అడ్డుకుంటూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల వల్ల చెరువుకు ప్రమాదం పొంచి ఉందని ఉపరితనంలో నిర్మిస్తున్న వాటిని కూల్చి వేయాలని ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక పంచాయతీ కార్యదర్శి ఏ మాత్రం పట్టించుకోవడంలేదని మండల పంచాయతీ అధికారి ఆ తర్వాత డివిజనల్ జిల్లా పంచాయతీ అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు శూన్యం.అక్రమ నిర్మాణాలు గతంలో ఎన్నడూ లేని విధంగా జోరుగా కొనసాగుతున్నాయి.

111 జీవో పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులు వెనకడుగు వేస్తున్నారు. వారి చర్యలు అక్రమార్కులతో కుమ్మక్కైనట్లు కనిపిస్తున్నాయి.బొల్లె వాని చెరువు ఉపరితలంలో అక్రమ నిర్మాణం వల్ల చెరువుకు ప్రమాదం పొంచి ఉందని చర్యలు తీసుకోవాలని పలుమార్లు స్థానిక గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా స్పందించలేదు.ఆ విషయంపై మండల పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశాను. తర్వాత రాజేంద్రనగర్ డి ఎల్ పి ఓ కు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని నేరుగా డిపిఓ కు ఫిర్యాదు చేయడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి చౌదర్ గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఎంపీఓ,డి ఎల్ పి ఓ లపై విచారణ జరిపి తీసుకుంటామని, అక్రమ నిర్మాణాల అడ్డుకుంటామని చెప్పడం జరిగింది.

## జగద్గిరిగుట్టలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి..

### కొమురయ్య విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అరిపించిన కురుమ సంఘం కమిటీ సభ్యులు...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు కురుమ సంఘం కమిటీ సభ్యులు.జగద్గిరిగుట్ట 126 డివిజన్లో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ కురుమ సంఘం అధ్యక్షులు పాల కృష్ణ, సెక్రటరీ కుంటి మల్లేష్,ప్రతాప్, దుర్గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల కృష్ణ, కుంటి మల్లేష్ మాట్లాడుతూ నిజాం రాజుల దుష్పరిపాలన నుండి ప్రజలను రక్షించి నిజాములకు తొత్తులుగా మారి దొరలు దోపిడి చేస్తూ, దొరలు ప్రైవేట్ సైన్యమైన రజాకార్ల కామం,రక్తదాహం నుంచి ప్రజల విముక్తి కోసం రాజీలేని పోరాటం చేసి ప్రాణాల్పరించిన దొడ్డి కొమురయ్య త్యాగధనులను మరిచిపోతే చరిత్ర క్షమించదని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన,దొడ్డి కొమురయ్యను అమెరికాలోని చరిత్రకారులు కూడా కొనియాడుతుంటే, మన ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోతుందని గర్వించారు.కడవెండి, పాలకుర్తి,దేవరుప్పుల, వీర భైరాన్ పల్లి, కూటిగల్లు,నర్మెట, ధర్మపురం తండా, మొండ్రాయి, కొలుకొండ, పరకాల, ఖిలా వరంగల్ వంటి వేల గ్రామాల నేల.. వీరుల రక్తంతో తడిసి అంగుళం అంగుళం పునీతమైందని, తెలంగాణ రైతుల పోరాట పటిమను వెయ్యి కలాలు,లక్ష గళాలు ఎలుగెత్తి కీర్తించాయని గుర్తు చేశారు.చివరికి సాయుధ పోరాటాన్ని అణిచివేసిన సైన్యాధికారులు సైతం రైతాంగ యోధుల శౌర్యాన్ని త్యాగనిరతిని తమ రహస్య నివేదికల్లో కొనియాడితే..ఆ పత్రాలను ఇటీవల వెలికితీసి అమెరికాలోని ఫెయిర్ ఫీల్డ్ యూనివర్సిటీ 'ఫ్రం రాజ్ టు రిపబ్లిక్' పేరుతో పుస్తకం ముద్రించిందన్నారు. ఇంత అసమాన పోరాట పటిమకు నాంది పలికిన దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి ఏర్పాటు చేసిన జగద్గిరిగుట్ట కురుమ సంఘం సభ్యులకు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట కురుమ సంఘం అధ్యక్షులు కాడె నర్సింలు,సెక్రటరీ దేవరి మల్లేష్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పాలన గాలికి

మెదక్, ప్రజావినికిడి, జూలై 3 : రాష్ట్రంలో పరిపాలనను గాలికి వదిలేశారు..
ప్రతీకారం, పగవ్నిద దృష్టి పెట్టారని కాంగ్రెస్ సర్కార్పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్రావు పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలల్లోనే పల్లెలు మురికి కూపాలుగా మారాయి. ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వలేదు. ఏడు నెలల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవు. నిధులు లేక గ్రామపంచాయతీలు ఆగమాగం అవుతున్నాయి. స్కూళ్లల్లో మిడ్ డే మీల్స్ కార్మికులకు జీతాలు లేవు. కరెంట్ బిల్లు కట్టలేదని ఓ స్కూల్కు కరెంట్ చేశారు. పాలనను గాలికి వదిలేశారు. ఎక్కడా చూసిన ఆత్మహత్యలు, హత్యలు, మానభంగాలు జరుగుతున్నాయని హరీశ్రావు పేర్కొన్నారు. రైతుబంధుకు దిక్కు లేదు.. ఖమ్మం జిల్లాలో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.




మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో మరో రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించాడు. పరిపాలను గాలికి వదిలేసి కేవలం ప్రతిపక్షాల వ్నిద కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారు. శాంతి భద్రతలు ఆగమయ్యాయి. రైతుబంధుకు దిక్కు లేదు. జులై వచ్చినా ఒక్క రూపాయి ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జూన్ నెలలోనే రైతుబంధు ఇచ్చేవాళ్లం. రైతుబంధు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి చాలా చోట్ల వరి నాట్లు పడలేదు. కేవలం మూడు శాతం మాత్రమే వరి నాట్లు పడ్డాయని హరీశ్రావు తెలిపారు. కేసీఆర్ 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి ఇచ్చిండు. కాంగ్రెసోళ్లు పెన్షన్ల కింద రూ. నాలుగు వేలు ఇస్తమన్నరు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఇంటికి రెండు పెన్షన్లు అన్నారు అతీగతీ లేదు.

మే, జూన్ నెల పెన్షన్లు బాకీ పడ్డారు. ఏప్రిల్ నెల పెన్షన్ జూన్ 25కు ఇచ్చారు. కల్యాణలక్ష్మి చెక్కులు ఏడు నెలల నుంచి రావట్లేదు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ బంద్ అయ్యాయి. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రోడ్నె-లడెక్కారు. ఎవర్నీ ఉద్ధరించారు వ్నిరు. పరిపాలనను గాలికి వదిలేశారు.. కేవలం ప్రతీకారం, పగ వ్నిద దృష్టి పెట్టారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రజలు ఊరుకోరు.. ఎన్నికలు రాక తప్పదు.. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకుంటారు. అందరూ ధైర్యంగా ఉండండి. తప్పకుండా అందరికీ భవిష్యత్ ఉంటది. కార్యకర్తలు అధైర్యపడొద్దు మనకు మంచి రోజులు వస్తాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా వస్తది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అని హరీశ్రావు పిలుపునిచ్చారు.

# రంజన మృతి తెలంగాణ ఉద్యోగులకు తీరనిలోటు..



ప్రజావినికిడి, (నాంపల్లి):
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం పూర్వ మహిళా విభాగ చైర్ పర్సన్,టి-మాక్స్ హౌసింగ్ సొసైటీ కోశాధికారి రంజన శ్రీవాస్తవ మృతికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం పూర్వ అధ్యక్షులు సుధాకర్, స్వామి గౌడ్,దేవి ప్రసాద్,ప్రస్తుత కార్యదర్శి ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్), సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి శైలజ,హైదరాబాద్ జిల్లా కోశాధికారి జక్కుల బాలరాజ్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి కృష్ణయాదవ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షా,కార్యదర్శులు కే.శ్రీకాంత్,హరికృష్ణ పంతులు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో రంజన త్యాగాలను, సేవలను గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతం అయ్యారు. రంజన మృతి తెలంగాణ ఉద్యోగులకు తీరని లోటు అని అన్నారు.

# ఎంపీ రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి.



ప్రజావినికిడి, (నాంపల్లి):
బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ లో హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని నాంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ ముందు రాహుల్ గాంధీ శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, హిందువులు ఇప్పటికైనా మేల్కొని భవిష్యత్తు తరాలు మనల్ని క్షమించరని కార్యకర్తలు ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీ మితిమీరిన వ్యాఖ్యలతో మాట్లాడడం సమంజసం కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ మేల్కొని రాజీవ్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# మాధవ నగర్ కాలనీ నందు నూతనంగా నిర్మించదలచిన సీ.సీ.రోడ్డు పనులను పరిశీలించిన:ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ నియోజకవర్గ చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ నందు నూతనంగా నిర్మించదలచిన సీ.సీ.రోడ్డు పనుల్లో బాగంగా అక్కడ జరుగుతున్న పనులను గురువారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,మాధవ్ నగర్ కాలనీ,శ్రీనిధి కాలనీ,కర్మన్ ఘాట్ పాతగ్రామంలో నూతన సీ.సీ.రోడ్ల నిర్మాణం కోసం దాదాపు 93 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,ప్రస్తుతం మాధవ్ నగర్ కాలనీ నందు పనులు మొదలుపెట్టడం జరిగిందని రెండు,మూడు రోజుల్లో మిగతా కాలనీల యందు పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,సీనియర్ నాయకులు కృష్ణమాచారి,అంజిరెడ్డి,ఉమమహేశ్వర్,సదానంద్ రెడ్డి,రవిముదిరాజ్,కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి,బెనర్జీ,సత్తయ్య,శేఖర్ రెడ్డి,వసంత,మల్లేష్ గౌడ్,బొంబాయి,రాజాశేఖర్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యలను పట్టించుకోండయ్యా..




ప్రజావినికిడి,(సైదా బాద్): హనుమాన్ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ తయారు కావడంతో చిన్నపాటి వర్షం కురిసినా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ బస్తీవాసులు రియాసత్ నగర్ లోని జలమండలి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.
వర్షపు నీరు నిల్వ ఉండడం,మురుగు రోడ్లపై పారుతుండడంతో దోమలు,ఈగలు పెద్ద ఎత్తున వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు.దీనికి తోడు తాగునీరు కూడా కలుషితమవుతుండడంతో అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్ముందు ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలందరూ రోగాలతో మంచాన పడడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు.నీటి సమస్యను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## శంషాబాద్ మండల కేంద్రంలో

# విద్యాసంస్థల బంద్ విజయవంతం...

-నీట్ పరీక్ష అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి.. - నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి..

-కేంద్ర విద్యా శాఖ మంత్రి తప్పుకోవాల్సిందే.. -లీకేజ్ చేసిన వారిపై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

-ఎస్.ఎఫ్.ఐ. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. వై.ప్రణయ్

- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు రాచమల్ల వర్ధన్





శంషాబాద్ (ప్రజావినికిడి):జూలై 4,
శంషాబాద్ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని విద్యార్థి సంఘాల నాయకులు కె వై ప్రణయ్,వర్ధన్ అన్నారు.పరీక్షల నిర్వహణలో ఎన్ టి ఏ విద్యాశాఖ మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకాతవకలు పేపర్ లీకేజ్ కు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.ఎన్ టిఏ పనితీరు నీట్ నెట్ పరీక్షలు అక్రమాలు పేపర్ లీకేజ్ ని వ్యతిరేకిస్తూ గురువారం విద్యాసంస్థలు బంధు నిర్వహించారు న్యాయమైన సమర్థమైన పరీక్ష విధానాన్ని నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. నిరంతర ప్రశ్నాపత్రాల లీకేజీ పరీక్షల వాయిద్యాల్లో ఇది స్పష్టంగా కనిపించిందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. యుజిసి కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్టిఏ దేశంలోని లక్షణాలది మంది విద్యార్థుల జీవితాలతో పదేపదే ఆడుకుంటుందన్నారు. 2017లో ఎన్ టి ఏ ప్రవేశపెట్టడంతో విద్య కేంద్రీకరణ ఎజంటను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించిందని గుర్తుకు చేశారు.ఇది పూర్తిగా విఫలమైందని స్పష్టమైన తర్వాతే దాన్ని కూడా తొలగించడానికి వారు ఎందుకు వెనకడుగుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాతీయ పరీక్షల సమగ్రహణం క్రిష్ చేయాలని విద్యాసంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని వారన్నారు ప్రభుత్వ హక్కులు లాగేసుకొని విద్యపై పూర్తిగా నియంత్రణ కోసం కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు నీట్ కౌన్సిలింగ్ వెంటనే ఆపేయాలని ఇటీవల అడ్మిషన్లు భర్తీకై నెట్ స్కోర్ కంపల్సరి నిబంధన వ్యక్తి చేయాలని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలని వారు అన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ వెంటనే విజయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు దోపిడీకి నియంత్రణ చట్టం చేసి అధిక ఫీజుల నియంత్రణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు మణికంఠ, అభిలాష్, జగదీష్, అజయ్ ఎస్ఎఫ్ఐ నాయకులు సంధ్య, సోహెల్,తరుణ్, అర్జున్,సాయి తేజ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి

## కొత్తపేట డివిజన్ లో ఉన్నటువంటి పలు సమస్యలను ఎల్బీనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ కు కార్పొరేటర్ పవన్ కుమార్ చూపించారు.





ప్రజావినికిడి,(కొత్తపేట):కొత్తపేట డివిజన్ లో ఉన్నటువంటి సమస్యలపై కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఎల్బీనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ కలిసి డివిజన్ లో ఉన్నటువంటి సమస్యలను వివరించడంతో వారు గురువారం రోజు కొత్తపేట డివిజన్ కి జోనల్ కమిషనర్ గారు వారి బృందంతో విచ్చేసి డివిజన్లో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్ కుమార్ దగ్గరుండి కమిషనర్ కు సమస్యలను చూపించి వివరించడం జరిగింది,గాయత్రి పురం కాలనీ నాగేశ్వర్ నగర్ కాలనీ శ్రీ రామలింగేశ్వర కాలనీ బృందావన్ కాలనీ మీదుగా మూసీ నదికి వర్షపు నీరు ప్రవహించుటకు బాక్స్ డ్రైనేజ్ లైన్ గత సంవత్సరములో ప్రారంభించి పనులు సగంలోనే అర్థాంతరంగా అసంపూర్తిగా ఆపివేయడం జరిగిందనీ,దిగువన దాదాపు 9 కాలనీలకు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం కావడం వలన కాలనీవాసులకు ఎంతో ఇబ్బందికరంగా మారుతున్నది,ప్రైవేట్ పాఠశాలలు కూడా ఉండటంతో పాఠశాల విద్యార్థులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయనీ అన్నారు.వెంటనే బాక్స్ డ్రైనేజీ పనులు పూర్తయ్యేలా చూడాలని డ్రైనేజ్ పనులు పూర్తయిన చోట నూతన సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని కమిషనర్ ని కోరారు. అలాగే ప్రధాన రోడ్డు మార్గాన పక్కనే పండ్ల వ్యాపారం కోసం పెద్ద షెడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని వాటి వల్ల ఉదయం 3 గంటల నుంచి పెద్దపెద్ద శబ్దాలతో లారీలు వస్తు వుంటాయని అలాగే కుళ్లిపోయినటువంటి పండ్లను ఇక్కడే పారవేస్తారని వాటి వల్ల చుట్టుపక్కల కాలనీవాసులకు దుర్వాసనతో అలాగే ట్రాఫిక్ పరంగా చాలా ఇబ్బందికరంగా మారుతుందని వెంటనే నిర్మాణాన్ని తొలగించే విధంగా వారి పైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసుల ఫిర్యాదుల మేరకు కమిషనర్ ని కోరారు.అనంతరం తెలంగాణ పార్క్ అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పనుల అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని వెంటనే పార్కు అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని కార్పొరేటర్ కోరడంతో కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు, పార్క్ ఆగిపోవడానికి గల కారణాలను పరిశీలించి లీగల్ గా పార్క్ అభివృద్ధి పనులు చేపట్టేలా చూస్తామని అన్నారు.
అనంతరం బాక్స్ డ్రైనేజ్ పనులు రి టెండర్ పెట్టి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు,బాక్స్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేస్తామని పూర్తయిన చోట నూతన సిసి రోడ్లను కూడా ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ కు తెలియజేశారు.ఈ పర్యటనలో వారితో పాటు డిప్యూటీ కమిషనర్ సుజాత, తదితర శాఖల అధికారులు, నాగేశ్వర్ కాలనీ అధ్యక్షుడు రాంనాథ్ రెడ్డి,గాయత్రి పురం కాలనీ అధ్యక్షుడు, కెవిఆర్ చారి,విజయ్ భాస్కర్,సత్య నారాయణ, నాయకులు మంచి రాజేష్, నారాయణ,రాకేష్ యాదవ్,లక్ష్మి రాజు, తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# భద్రాచలం వద్ద 5 గ్రామాల్ని వెనక్కివ్వాలని మోదీని కోరాం: భట్టివిక్రమార్క

:జూలై 04 ప్రజావినికిడి:
భద్రాచలం వద్ద ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తెలంగాణలో తిరిగి కలపాలని తాము కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను వారు కలిశారు. తెలంగాణకు సంబంధించి పలు విజ్ఞప్తులు చేశారు. అనంతరం రేవంత్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టివిక్రమార్క... కేంద్రానికి చేసిన విజ్ఞప్తుల జాబితాను వెల్లడించారు. ఏపీలోని ఐదు గ్రామాలను వెనక్కి ఇవ్వాలని మోదీని కోరినట్లు చెప్పారు.
ఏపీ, తెలంగాణల మధ్య ఉన్న సమస్యలను కూడా పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. మేం అడిగిన వాటిని రాతపూర్వకంగా ఇచ్చామని తెలిపారు. తాము చెప్పిన వాటిని వారు సావధానంగా విని... సానుకూలంగా స్పందించారని చెప్పారు. విభజన హామీలను, వివిధ అంశాలను సాధ్యమైనంత త్వరగా అమలు చేసే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కేంద్రం పెద్దలు సానుకూలంగా స్పందించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.
అమిత్ షాను కలిసినప్పుడు వారి శాఖకు సంబంధించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని



కోరామని భట్టివిక్రమార్క తెలిపారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా చేసేందుకు యాంటీ నార్కోటిక్ బ్యూరోకు నిధులు కోరినట్లు చెప్పారు. సైబర్ సెక్యూరిటీ కోసం కేంద్రం సహకారం కోరినట్లు చెప్పారు. అవసరమైన మేర ఐపీఎస్‌లను కేటాయించాలని కోరామన్నారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల వంటి జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా పరిగణించి నిధులు కోరినట్లు చెప్పారు.

### కేంద్రాన్ని కోరినవి...

- గోదావరి పరీవాహక ప్రాంతంలోని కోల్ బ్లాక్స్‌ను ఎలాంటి వేలం లేకుండా సింగరేణికి కేటాయించాలి.
- ఐటీఐఆర్ ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు... దీనిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి.
- విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఇవ్వాలి
- సెమీ కండక్టర్ మిషన్ కోసం సహకరించాలి
- రానున్న ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లకు నిధులు మంజూరు, సహకారం
- పెండింగ్‌లో ఉన్న గ్రాంట్స్ ఇవ్వాలి
- జిల్లాకో నవోదయ పాఠశాల, కస్తూర్బా పాఠశాల
- కుసుం స్కీంలో సోలార్ వంటి ప్రాజెక్టులను కోరిన సీఎం, ఉపముఖ్యమంత్రి
- డిఫెన్స్ ల్యాండ్ ఇవ్వాలని విజ్ఞప్తి
- విభజన చట్టంలో పొందుపర్చిన షెడ్యూల్ 9, 10లోని అంశాలను పరిష్కరించాలి. ఈ అంశాలపై కేంద్రం చొరవ తీసుకోవాలి.
- స్టేట్ హైవేలను నేషనల్ హైవేస్‌గా మార్చాలి.
- బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.

# రెడ్ బుక్ పేరుతో దాడులు ఆపాలి..

## ఇవన్నీ అక్రమ కేసులే : జగన్

జూలై 04 ప్రజావినికిడి,:
మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నేడు నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల మీడియాతో మాట్లాడారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై 307 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు పెట్టి



అన్యాయంగా జైలులో నిర్బంధించారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా ఇవే కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. టీడీపీకి, చంద్రబాబుకు ఓటేయలేదన్న ఒకే ఒక్క కారణంతో ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని, దొంగ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. దాడులు చేసేది వీళ్లే... మళ్లీ తమపైనే దాడులు చేస్తున్నారంటూ కేసులు పెట్టేదీ వీళ్లే అని జగన్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇంత దారుణంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు.గత ఐదేళ్లలో జరిగిన వైసీపీ పాలనలో తాము కులం, మతం, ప్రాంతం చూడలేదని, చివరికి ఏ పార్టీకి ఓటు వేశారన్నది కూడా చూడకుండా... అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వెల్లడించారు. కానీ, టీడీపీ వాళ్లు ఎన్నికల్లో వాళ్లకు ఓటేయలేదని ఇవాళ రాష్ట్రాన్ని రావణకాష్ఠంలా చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ విగ్రహాలు కూడా ధ్వంసం చేస్తున్నారని, ఇవన్నీ కూడా శిశుపాలుని పాపాల మాదిరిగా పండుతాయని పేర్కొన్నారు. ప్రజలు చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పే రోజులు కూడా తొందర్లోనే ఉన్నాయని జగన్ వ్యాఖ్యానించారు.


# విద్యుత్తు, గాలితో ఆహారం సృష్టి !

**కొత్త ప్రొటీన్‌ను తయారుచేసిన ఫిన్‌లాండ్ కంపెనీ**
**ఇందులో మనుషులకు అవసరమయ్యే అన్ని పోషకాలు**

:జూలై 04 ప్రజావినికిడి,:
ఆహార కొరతకు సరికొత్త పరిష్కారాన్ని కనుగొన్నది 'సోలార్ ఫుడ్స్' అనే ఓ ఫిన్‌లాండ్‌కు చెందిన స్టార్టప్ సంస్థ. ఈ కంపెనీ 'సోలీన్' అనే ఒక ప్రొటీన్ పౌడర్‌ను తయారుచేసింది. ఈ పౌడర్‌ను మనుషులు ఆహారంగా తీసుకోవచ్చని ఈ కంపెనీ చెప్తున్నది. ఈ ప్రొటీన్ పౌడర్‌ను గాలి, విద్యుత్తును ఉపయోగించి తయారుచేయడం విశేషం. ఫిన్‌లాండ్‌లోని నేషనల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శాస్త్రవేత్తలతో కలిసి ఈ కొత్త ఆహారాన్ని కనుగొన్నట్టు సోలార్ ఫుడ్స్ సిఈవో డాక్టర్ పసి వైనిక్కా తెలిపారు. హైడ్రోజెన్(హెచ్2), కార్బన్ డయాక్సైడ్ ద్వారా పెరిగే ఒక రకమైన సూక్ష్మజీవితో ఈ ప్రొటీన్ పౌడర్‌ను తయారుచేసినట్టు చెప్పారు. విద్యుత్తు ద్వారా హెచ్2,




గాలి ద్వారా కార్బన్ డయాక్సైడ్ అందించి ట్యాంకుల్లో ఈ సూక్ష్మజీవిని పునరుత్పత్తి చేసిన్నట్టు తెలిపారు.
ఈ సూక్ష్మజీవినే ఎండబెట్టి పౌడర్ చేస్తామని, పసుపు రంగులో ఉండే ఈ ప్రొటీన్ పౌడర్‌లో మానవ శరీరానికి కావాల్సిన అన్ని విటమిన్లు, అమినో యాసిడ్లు ఉంటాయని చెప్పారు. ఎండిన మాంసంలో ఉండే పోషకాలే దాదాపుగా ఇందులో కూడా ఉంటాయని తెలిపారు. పర్యావరణ మార్పుల వల్ల ప్రభావితమవుతున్న సంప్రదాయ ఆహార ఉత్పత్తి పద్ధతులకు ఈ కొత్త ప్రక్రియ ప్రత్యామ్నాయంగా మారుతుందని ఈ సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.



ఎడారులు, మంచు ప్రదేశాలు సహా ఎలాంటి కఠినమైన వాతావరణ పరిస్థితుల్లోనైనా ఈ పౌడర్‌ను తయారుచేయవచ్చని తెలిపింది. మొక్కల ద్వారా చేసే ఆహార ఉత్పత్తితో పోలిస్తే కేవలం ఒక్క శాతం నీటితో, ఐదు శాతం భూవిస్తీర్ణంలో సోలీన్ ప్రొటీన్‌ను తయారుచేయవచ్చని ప్రకటించింది.

# కరకట్టపై ప్రభుత్వ ఫైళ్ల దహనం ఘటనపై... ఆరా తీసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి :జూలై 04 ప్రజావినికిడి,
అమరావతిలో కృష్ణా నది కరకట్టపై ప్రభుత్వ ఫైళ్లు దహనం చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. AP16 EF 2596 నెంబరు గల ఇన్నోవా వాహనంలో కరకట్టపైకి వచ్చిన వ్యక్తులు... బస్తాల కొద్దీ ఫైళ్లను తగులబెట్టారు.ఇది గమనించిన ఓ టీడీపీ కార్యకర్త ఈ విషయాన్ని వెంటనే పెనమలూరు



టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఇతర టీడీపీ నేతలకు తెలియజేశాడు. ఆ ఫైళ్లపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ చైర్మన్ సమీర్ శర్మ ఫొటోలు ఉండడంతో ఈ విషయాన్ని టీడీపీ నేతలు సీరియస్ గా తీసుకున్నారు. తాజాగా ఈ అంశంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ ఘటన వెనుక ఎవరు ఉన్నారన్న విషయంపై వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. దహనం చేసిన ఫైళ్ల వివరాలను వెంటనే తనకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఫైళ్లను దహనం వెనుక ఉన్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు.

# చట్టపరమైన నిబంధనలు పాటించండి

అమరావతి :జూలై 04 ప్రజావినికిడి,
వైసీపీ కార్యాలయాలు కూల్చివేస్తున్నారంటూ ఆ పార్టీ నేతలు దాఖలు చేసిన పిటిషన్లను విచారించిన ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఖాళీ చేసింది. కూల్చివేతల్లో చట్టపరమైన నిబంధనలు పాటించాలని సూచించింది. అలాగే, ప్రతి దశలోనూ వైసీపీ తరపున వాదనలు




వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని పేర్కొంది. అంతేకాదు.. 2 నెలల్లో భవనాల అనుమతులు, ఆధారాలు, రికార్డులు అధికారుల ముందు ఉంచాలని వైసీపీని న్యాయస్థానం ఆదేశించింది. తగినంత సమయం ఇచ్చి వివరణ తీసుకున్నాక కట్టడాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించడం జరిగింది. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా, ప్రమాదకరంగా ఉంటే తప్ప కూల్చివేత వంటి నిర్ణయాలు తీసుకోవద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ వ్యాజ్యాలపై విచారణను హైకోర్టు మూసివేసింది.

# టీమిండియా ఆటగాళ్లకు ఘనంగా సన్మానం

ప్రజావినికిడి, జూలై 4:
టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమిండియా ఆటగాళ్లకు నేడు ముంబయిలో అపూర్వ రీతిలో ఆదరణ లభించింది. ఇక్కడి మెరైన్ డ్రైవ్ నుంచి ఆటగాళ్లను ఓపెన్ టాప్ బస్సులో ఊరేగింపుగా వాంఖడే స్టేడియానికి తీసుకువచ్చారు. అభిమానులు అంచనాలకు మించి తరలిరావడంతో మెరైన్ డ్రైవ్ ప్రాంతం జనసునామీని తలపించింది.
బస్ పై నిలుచున్న ఆటగాళ్లు ఫ్యాన్స్ కు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా వరల్డ్ కప్ ను చేతబూని అభిమానులకు మరింత సంతోషం కలిగించారు. ఇక, వాంఖెడే స్టేడియం చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు మైదానంలో డ్యాన్సులు చేస్తూ తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు.
కాగా, ఆటగాళ్లు పరేడ్ గా వస్తున్న సమయంలో... మెరైన్ డ్రైవ్ రోడ్డులో ఉన్న ఓ చెట్టుపై ఉన్న అభిమానిని చూసి టీమిండియా ఆటగాళ్లు ఉలిక్కిపడ్డారు. అతడు చీకట్లో, ఆ చెట్టు కొమ్మపై ఉండడంతో ఆటగాళ్లు కాస్త భయపడ్డారు.

### టీమిండియాకు రూ.125 కోట్ల నజరానా

వాంఖెడే స్టేడియంలో టీమిండియా ఆటగాళ్లను ఘనంగా సత్కరించారు. వారికి బీసీసీఐ రూ.125 కోట్ల నజరానా అందించింది. టీమిండియా క్రికెటర్లు మైదానంలోకి ప్రవేశించగానే, అభిమానులు నినాదాలతో హోరెత్తించారు.
వరల్డ్ కప్ గెలిచి భారత్ చేరుకున్నప్పటి నుంచి ఎక్కడికి వెళ్లినా తమకు అద్భుతమైన స్పందన


Date : 05/07/2024 EditionName : TELANGANA PageNo :


వస్తోందని రోహిత్ శర్మ తెలిపాడు. ప్రజలు తమ కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూడడం సంతోషాన్ని కలిగించిందని చెప్పాడు. ఈ కప్ టీమిండియాకు చాలా ముఖ్యమైనదని, అయితే ఈ కప్ యావత్ భారతావనికి చెందుతుందని రోహిత్ శర్మ పేర్కొన్నాడు.
ముంబయి వాంఖెడే స్టేడియంలో విరాట్ కోహ్లీ మాట్లాడుతూ... రోహిత్ శర్మ, తాను గత 15 ఏళ్లుగా కలిసి ఆడుతున్నామని, అయితే, మొదటిసారిగా రోహిత్ శర్మ ఎంతో ఎమోషనల్ కావడం చూశానని వెల్లడించాడు. రోహిత్ శర్మ ఏడుస్తున్నాడు, నేను కూడా ఏడుస్తున్నాను... మా ఇద్దరి మధ్య ఎన్నో భావోద్వేగాలు ఉప్పొంగాయి... టీ20 వరల్డ్ కప్ ఫైనల్ ను ఎప్పటికీ మర్చిపోను




అంటూ కోహ్లీ వివరించాడు.టీమిండియా కోచ్ రాహుల్ ద్రావిడ్ మాట్లాడుతూ... గత వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓటమి తర్వాత కోచ్ గా తప్పుకుందామని అనుకున్నానని వెల్లడించాడు. అయితే, మనం మరొక్కసారి కలిసి పనిచేద్దామా అంటూ రోహిత్ శర్మ ఫోన్ చేసి మాట్లాడాడని, తన జీవితంలో బెస్ట్ ఫోన్ కాల్స్ లో అదొకటి అని ద్రావిడ్ వివరించాడు.

# మేనమామగా ఉంటానంటూ చిన్నారుల నోళ్లుకొట్టిన జగన్.!

అమరావతి **ప్రజావినికిడి**జూలై 4:
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ చెప్పేమాటలకు, చేసే పనులకు పొంతన ఉండదని మరోమారు తేటతెల్లమైంది. చిన్నారులకు మేనమామలా ఉండి వారి యోగక్షేమాలు చూసుకుంటానని చెప్పిన నాటి సిఎం జగన్మోహన్ రెడ్డి వాస్తవానికి విద్యార్థులు, చిన్నారులకు తీరని ద్రోహం చేశారు. మధ్యాహ్నభోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో గురువారం సెక్రటేరియట్ లో నిర్వహించిన సమీక్షలో చేదు నిజాలు



వెల్లడయ్యాయి. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఇవ్వాల్సిన గుడ్డును ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన లోకేష్ గురువారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేతకు గత ప్రభుత్వ నిర్వాకమే కారణమని స్పష్టమైంది. రాష్ట్రవ్యాప్తంగా గుడ్ల కాంట్రాక్టర్లకు డిసెంబర్ నుంచి 112.5 కోట్ల రూపాయలు, చిక్కీల కాంట్రాక్టర్లకు గతఏడాది ఆగస్టు నుంచి రూ.66 కోట్ల మేర జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయింది. భారీగా బిల్లులు బకాయి పడటంతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలలకు గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ గుడ్ల సరఫరా నిలిపివేశారు. వాస్తవం ఇలా ఉంటే టిడిపి ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేశారంటూ వైసిపికి చెందిన నీలిమీడియా తప్పుడు ప్రచారం మొదలెట్టింది. విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్... దీనిపై సమీక్ష నిర్వహించి, గుడ్లు, చిక్కీలకు గత ప్రభుత్వం భారీగా బకాయిలు పెట్టి వెళ్లడంపై విస్మయం వ్యక్తంచేశారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గుడ్లు, చిక్కీలను పంపిణీ చేయాలని, గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన బకాయిలను అతిత్వరలో చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. గుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లంతా మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలుచేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, మధ్యాహ్న భోజన పథకం డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# పక్కా ప్లానింగుతో సలార్ 2 అడుగులు

గత ఏడాది డిసెంబర్ లో రిలీజైన సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్ టాక్ పరంగా కొంత మిశ్రమ స్పందన దక్కించుకున్నప్పటికీ బాక్సాఫీస్ దగ్గర ఆరు వందల కోట్లకు పైగా రాబట్టి ప్రభాస్ స్టామినాని చాటింది.అప్పటి నుంచే సలార్ పార్ట్ 2 శౌర్యంగపర్వం మీద అంచనాలు పెరిగిపోయాయి. అసలైన కథ రెండో భాగంలోనే ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ నీల్ పలు సందర్భాల్లో నొక్కి వక్కాణించడంతో అభిమానులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూడటం మొదలుపెట్టారు. ఒక దశలో ఇది ఆగుతుందేమోననే ప్రచారం కూడా జరిగింది. కానీ అదంతా వట్టి గాలి బుడగేనని లేటెస్ట్ అప్డేట్. హెూంబాలే వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు సలార్ 2 వచ్చే నెల అంటే ఆగస్ట్ 10 నుంచి సెట్స్ పైకి వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధంగా ఉందట. ఎనిమిది నెలల్లో పూర్తి చేసే లక్ష్యం పెట్టుకుని దానికి అనుగుణంగానే షెడ్యూల్స్ వేస్తారని తెలిసింది. ఫస్ట్ పార్ట్ తో పాటుగా ఇప్పటికే 20 శాతం సీక్వెల్ నీల్ తీశారని, మిగిలింది రామోజీ ఫిలిం సిటీలో భద్రంగా కాపాడుతూ వస్తున్న సెట్లలో కొనసాగిస్తారని వినికిడి. జూనియర్ ఎన్టీఆర్ తో ప్రశాంత్ నీల్ చేయబోయే డ్రాగన్(ప్రచారంలో ఉన్న టైటిల్) ని సమాంతరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా మొదలు పెడతానని నీల్ మైత్రికి హామీ ఇచ్చాడట. తాజాగా కల్కి 2898 ఏడికి వచ్చిన రెస్పాన్స్ చూసి సలార్ 2కి ఖచ్చితంగా అంచనాలు ఎక్కడికో వెళ్ళిపోతాయనే నమ్మకం మేకర్స్ లో ఉంది. ప్రభాస్ ప్రస్తుతం ది రాజా సాబ్ పూర్తి చేసే పనిలో ఉన్నాడు. హను రాఘవపూడితో లాక్ చేసుకున్న సినిమాకు ఇంకా ముహూర్తం నిర్ణయించలేదు. కల్కి 2 ఎప్పటి నుంచి స్టార్ట్ చేయాలనే దాని గురించి నాగ్ అశ్విన్ ప్లాన్ చేసుకోవాల్సి ఉంది. స్పిరిట్ స్క్రిప్ట్ పూర్తయితే తప్ప సందీప్ రెడ్డి వంగా నుంచి అప్డేట్ ఆశించలేం. ఈ నేపథ్యంలో సలార్ 2 అడుగులు వేగంగా పడే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. బడ్జెట్ కూడా రెట్టింపు చేస్తారని యూనిట్ టాక్.


# ఇంతకీ నాని ఎటు వెళ్తున్నాడో

**సరిపోదా శనివారం సెకండ్ లుక్**

వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ 'సరిపోదా శనివారం' నాని 31గా వస్తోన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్ రిలీజ్ చేశారని తెలిసిందే. తాజాగా సెకండ్ లుక్‌ను విడుదల చేశారు. నాని హ్యాండ్ బ్యాగ్ వేసుకొని సరదాగా చిల్ అవుట్ మూడ్‌లో బైకుపై వెళ్తున్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ నాని మరి ఎటు వెళ్తున్నాడబ్బా అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. దీనిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. ఈ చిత్రంలో ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. గ్యాంగ్‌లీడర్ తర్వాత నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ మూవీలో ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు.యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై తెరకెక్కిస్తోంది. సరిపోదా శనివారం పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుండగా..

ఈ మూవీ నుంచి తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఇప్పటికే గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.





# గొప్ప సినిమా ఓటిటిలో రాలేదేం

సలార్ విలన్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్ ఆడు జీవితం థియేటర్లలో విడుదలై మూడు నెలలు దాటేసింది. అప్పట్లో విమర్శకులు ఆహా ఓహెూ అని మెచ్చుకున్నారు.మలయాళం వెర్షన్ వసూళ్లు వంద కోట్లు దాటేసి ఔరా అనిపించాయి. తెలుగు డబ్బింగ్ తో పాటు ఇతర అనువాదాలు ఆశించిన స్థాయిలో ఆడనప్పటికీ చూసిన కొద్దిమంది గొప్ప ప్రయత్నమని మెచ్చుకున్నారు. కట్ చేస్తే ఇప్పటిదాకా ఇది ఓటిటి స్ట్రీమింగ్ జరుపుకోలేదు. ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూర్చిన ఈ సర్వైవల్ డ్రామాని తొలుత హాట్ స్టార్ కొనుగోలు చేసిందనే ప్రచారం జరిగినా డిజిటల్ మోక్షం దక్కలేదు.అంతర్గత సమాచారం మేరకు గోట్ లైఫ్ ఆడు జీవితంకి ఇంకా ఓటిటి డీల్ జరగలేదట. నిర్మాతలు అడిగిన ధరకు డిజిటల్ కంపనీ ఇచ్చిన ఆఫర్ కు మధ్య వ్యత్యాసం వల్లే పెండింగ్ లో ఉండిపోయిందని అంటున్నారు. ఈ సినిమా చూడని ప్రేక్షకుల సంఖ్య కోట్లలో ఉంది. స్మార్ట్ ప్లాట్ ఫార్మ్ మీద వచ్చినప్పుడు చూద్దామని ఎదురు చూస్తున్నారు. కానీ వాళ్ళను నిరాశ పరుస్తూ ఎంతకీ రాకపోవడం విచిత్రమే. ఇదే తరహాలో రజనీకాంత్ ప్రత్యేక పాత్ర పోషించిన లాల్ సలామ్ సైతం బుల్లితెరపై రాలేదు. పీడకలగా మిగిలే డిజాస్టర్ కావడంతో దాని గురించి ఫ్యాన్స్ డిమాండ్ చేయడం లేదు. ఇక్కడ కొన్ని విషయాలు స్పష్టమవుతున్నాయి. పేరున్న స్టార్లు ఉన్నంత మాత్రాన ఓటిటిలు గుడ్డిగా ఎక్కువ రేట్లు ఇచ్చేందుకు సిద్ధంగా లేవు. కంటెంట్ ఏ జానర్ లో ఉంది, ఎలాంటి ఎలిమెంట్స్ ఉన్నాయి, కమర్షియల్ గా దాని స్కేల్ ఎంత ఉందని రకరకాల లెక్కలు వేసుకుని మరీ ధరను నిర్ణయిస్తున్నారు. కేవలం స్టార్ పవర్, బ్రాండ్లు పని చేయడం లేదని అర్థమవుతోంది కదా. లేకపోతే గోట్ లైఫ్ ఎప్పుడో రావాల్సింది. అఖిల్ ఏజెంట్ సైతం ఏడాదికి పైగా సోనీ లివ్ దగ్గరే మూలుగుతోంది కానీ బయటికి రావడం లేదు. కోర్టు వివాదమన్నారు కానీ ఆ వ్యవహారం గురించి ఎలాంటి కదలిక లేదు.

# పిల్లలు అంటేే భయపడుతున్న సుహాస్

## ఇంట్రెస్టింగ్‌గా 'జనక అయితే గనక' టీజర్



టాలీవుడ్ కుర్ర హీరో సుహాస్ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్న వదనం, శ్రీరంగ నీతులు, అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ఈ యువ నటుడు ఇప్పుడు మళ్లీ ఒక కొత్త స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. సుహాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' ఈ సినిమాకు సందీప్‌రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తుండగా.. బలగం, లవ్‌మీ వంటి విభిన్న తరహా సినిమాల తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఆ ఒక్క డెసిషన్ నా లైఫ్‌ను మార్చేసింది. అంటూ టీజర్ మొదలైంది. నేను ఒకవేళ తండ్రిని అయితే నా వైఫ్‌ను సిటీలో ఉన్న బెస్ట్ ఆస్పత్రిలో చూపించాలి. నా పిల్లలను బెస్ట్ స్కూల్‌లో చదివించాలి, బెస్ట్ కాలేజీలో చదివించాలి. వాళ్లకి బెస్ట్ లైఫ్ ఇవ్వాలి. బెస్ట్ ఇవ్వలేనప్పుడు పిల్లలను కనకుడదు అంటూ టీజర్ సాగింది. ఇక టీజర్ చూస్తే.. ఎల్‌కేజీ, యూకేజీలకే లక్షలు వసూలు చేస్తున్న ఈ కాలంలో ఒక మిడిల్ క్లాస్ యువకుడు తనకు పిల్లలు పుడితే వారిని ఎలా పెంచాలి, ఎలా చదివించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సుహాస్‌తో పాటు, సంగీత్, వేన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# చియాన్ విక్రమ్ ఫ్యాన్స్ గెట్ రెడీ

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ అభిమానులు ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ తంగలాన్ పా రంజిత్ దర్శకత్వంలో హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో అప్‌డేట్స్ ఎప్పుడెప్పుడొస్తాయా ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ట్రైలర్ న్యూస్ బయటకు వచ్చింది. ట్రైలర్ సెన్సార్ పూర్తయింది. ట్రైలర్ రన్ టైం 2 నిమిషాల 12 సెకన్లు. అంతేకాదు పక్కా సినిమాటిక్ మ్యాజిక్ అందించే ట్రైలర్ అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుండగా.. మేకర్స్ నుంచి అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 18వ శతాబ్దం-19వ శతాబ్దం మధ్య సాగే కేజీఎఫ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో.. బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ తిరిగే స్టోరీతో తంగలాన్ సాగనుందని ఇప్పటికే లాంచ్ చేసిన గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్లు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. మరోవైపు మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613